గట్టు భీముడి సేవలు మరువలేనివి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు భీముడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు, జూన్ 12 : మాజీ ఎమ్మెల్యే, దివంగత గట్టు భీముడి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. బలిగేరలో గట్టు భీముడి సతీమణి భువవేశ్వరి ఆధ్వర్యంలో గట్టు భీముడి 5వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి వేర్వేరుగా హాజరైన ఎమ్మెల్యే, జెడ్పీచైర్‌పర్సన్ సరిత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి గట్టు భీముడు ఎనలేని కృషిచేశాడని కితాబిచ్చారు. బీసీ ప్రజాప్రతినిధిగా విలక్షణమైన పాలనను అందించాడని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల, టీఎస్‌సీసీఎఫ్‌ఎల్ మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, బలిగేర మాజీ సర్పంచ్ హన్మంతునాయుడు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

వనపర్తి, జూన్ 12: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కౌన్సిలర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల రమేశ్‌ను బుధవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, అశోక్, మాధవ్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా..

మదనాపురం, జూన్ 12 : బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నర్సింగాపురం, దుప్పల్లి గ్రామాల్లో పలు శుభకార్యాలకు మండల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. మండల స్థితిగతులపై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసి సత్తాచాటాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకేదీ భరోసా?

అలంపూర్, జూన్ 12: రైతులకు సకాలంలో రైతుభరోసా పథకాలు అమలుకు నోచుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని లింగనవాయిలో నమస్తే తెలంగాణతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
● పాఠశాలల పునఃప్రారంభం
● పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ

తాడిపర్తిలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, జూన్ 12 : ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. మండలంలోని పరుమాల శివారులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం కలిగి ఉపాధ్యాయులు ఉంటారని తల్లిదండ్రులు దీనిని గ్రహించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు. పాఠశాలలో ప్రతివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న సౌకర్యాలు తెలియజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. బడిబాటకు సంబంధించి కరపత్రం విడుదల చేశారు. నూతనంగా నిర్మించిన పాఠశాలకు అవసరమైన వంటగది, ప్రహరీ నిర్మించాలని ఉపాధ్యాయులు కలెక్టర్‌ను కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కలెక్టర్ వెంట అధికారులు ఇందిర, జితేందర్, సురేశ్, అంపయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

కేటీదొడ్డి, జూన్ 12 : బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండి బాగా చదువుకోవాలని ఎంపీపీ మనోరమ సూచించారు. మండలంలోని గంగన్‌పల్లి గ్రామంలో ఆమె బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మనోరమ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యకరమంలో ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, బీఆర్ఎస్ నాయకుడు చక్రధర్‌రావు పాల్గొన్నారు.

దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ

అయిజ, జూన్ 12: పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఆట విడుపులకు సెలవు చెబుతూ.. పాఠశాలలకు చేరుకున్నారు. పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్, మేడికొండ, పులికల్, సింధనూర్, ఉప్పల తదితర గ్రామాల పాఠశాలల్లో హెచ్ఎంలతోపాటు ఏఏపీ కమిటీల పర్యవేక్షణలో అధికారులు దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు అంతంతమాత్రమే హాజరయ్యారు.

ప్రారంభమైన పాఠశాలలు

ఇటిక్యాల, జూన్ 12: మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. మొదటిరోజు విద్యార్థులు అంతంతమాత్రంగానే హాజరు కాగా.. దుస్తులు పంపిణీ చేశారు. ఉమ్మడి మండలంలో 28 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 13 ఉన్నత పాఠశాలల్లో 4,656 మంది విద్యార్థులున్నట్లు తెలిపారు. వీరిలో 2,513మంది బాలుర, 2,143 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.

ఇష్టపడి చదివాలి: డీఆర్డీవో

అయిజ రూరల్, జూన్ 12: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని డీఆర్డీవో నర్సింగరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంకాపురం పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో వెంకటయ్య, హెచ్ఎం కృష్ణతో కలిసి పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి అమ్మ–ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరస్వతి రూ.25వేలు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

అమరచింత, జూన్ 12 : ప్రభుత్వం విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట వేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పున:ప్రారంభం కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిపాంలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మతోపాటు వైస్ చైర్మన్ గోపి, కౌన్సిలర్లు, హెచ్ఎంలు ఉన్నారు.

హెచ్ఎం కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు రాముడు, పంచాయతీరాజ్ ఏఈ లక్ష్మన్న, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాతపద్ధతిలోనే పాఠశాలల నిర్వహణ

ఉండవెల్లి, జూన్ 12: కేసీఆర్ ఆమలు చేసిన పాత విధానంలోనే పాఠశాలల నిర్వహణ కొన్నసాగుతున్నది. మండలంలోని తక్కశిల, ప్రాగటూర్, శేరిపల్లి, మారమునగాల, చిన్న ఆముదాలపాడు, ఉండవెల్లి, భైరపురం, బస్వాపురం, పుల్లూరు, మెన్నిపాడు, కలుగోట్ల, బొంకూరు, ఇటిక్యాలపాడులోని పాఠశాలలు సమయానుకూలంగా ప్రారంభించారు.

బడిబాటలో పాల్గొన్న కలెక్టర్

గోపాల్‌పేట, జూన్ 12 : బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హాజరయ్యారు. ముందుగా ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, హెచ్ఎం రాజేశ్వరీ, ఉపాధ్యాయులున్నారు.

మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి

● ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

గోపాల్‌పేట, జూన్ 12 : పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు జయన్నతిరుమలాపురం, మున్ననూర్, తాడిపర్తిలో బుధవారం జరిగిన పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్నారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేస్తుందన్నారు. తిరుమలాపుర్‌లో ప్రస్తుతం ఉన్న పాఠశాలకు అదనంగా మరో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు మొదటి రోజు హాజరైన చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. 100 మంది కౌరవుల పేర్లు గుక్కతిప్పుకోకుండా చెప్పిన 4వ తరగతి విద్యార్థి నయోమిని ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, డీఈ అశోక్, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో శంకర్, హెచ్ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తిని విద్యాహబ్‌గా మారుద్దాం

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 12 : వనపర్తిని విద్యాహబ్‌గా మారుద్దామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం అట్టహాసంగా పాఠశాలలు పునఃప్రారంభ వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దళితవాడ పాఠశాలలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాఠశాలలను పునఃప్రారంభించి విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో మెరుగైన విద్యను అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలన్నారు. అదే విధంగా బాలికల ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నతంగా రాణించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటి 9.5 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, సీనియర్ నాయకులు సతీశ్, శ్రీనివాస్‌గౌడ్; కౌన్సిలర్లు చీర్ల సత్యం, చంద్రకళ, జయసుధ, జీహెచ్ఎంలు ఉమాదేవి, చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ అధికారిని, ఆర్డీవో , డీడబ్ల్యూవో తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దమందడి మండలంలోని వెల్టూరు జెడ్పీ హైస్కూల్ పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సద్గుణ, సెక్టోరియల్ అధికారి యుగంధర్, ఎస్సై శివకుమార్, ఎంఈవో జయశంకర్, హెచ్ఎం సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఉర్దూ మీడియం స్కూల్ పునఃప్రారంభానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయంగా రూ.10 వేలు అందజేశారు. వడ్డేవాటకు చెందిన నాగరాజు రూ.1.35లక్షల ఎల్వోసీని అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ మానిటరింగ్ అధికారి యుగంధర్, ఇన్‌చార్జి ఎంపీడీవో రవీంద్రబాబు, హెచ్ఎం కుర్మయ్య పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

వందశాతం విద్యార్థుల సంఖ్య పెంచాలి

● వనపర్తి జెడ్పీసీఈవో యాదయ్య

వనపర్తి, జూన్ 12 : ప్రభుత్వం పాఠశాలల ప్రారంభోత్సవం రోజునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తుందని, అందుకు తగ్గట్టుగానే ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జెడ్పీసీఈవో యాద య్య సూచించారు. బుధవారం మండలంలోని చిట్యాలలోని ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ వేడుకలలో జెడ్పీ సీఈవో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులున్నా విద్యార్థులకు సంఖ్య ఆశించినంతగా లేదన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించాలని సూచించారు.

పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎంపీపీ

మండలంలోని సవాయిగూడెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభోత్సవ వేడుకల్లో ఎంపీపీ కిచ్చారెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని రాజపేట, పెద్దగూడెం, కడుకుంట్ల, చిమనగుంట పల్లి, అంకూర్, అప్పాయిపల్లి, కిష్టగిరి తదితర గ్రామాల్లో ప్రారంభమైన పాఠశాలలో వివిధ శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, కాంప్లెక్స్ హెచ్ఎం గణేశ్, కార్యదర్శి పూర్ణచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ

ఖిల్లాఘణపురం, జూన్ 12 : మండలవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మామిడితోరణాలతో విద్యార్థులను ఆహ్వానించి పాఠశాలలను ప్రారంభించారు. మండలంలోని తిరుమలాయపల్లిలో ఎంపీడీవో భాస్కరాచారి, ఎంఈవో ఉషారాణి, ఎంపీవో రాజు, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఏఈ సాయిరెడ్డిలు హాజరై పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 92 జీపీఏ సాధించిన బి.రాధికను బుధవారం పాఠశాల హెచ్ఎం సుధారాణి ఉపాధ్యాయులతో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీ వెంకటేశ్, ప్రజాప్రతినిధులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులపై అడవిపంది దాడి

కేటీదొడ్డి, జూన్ 12 : రైతులపై అడవిపంది దాడిచేసిన ఘటన మండలంలోని గంగన్‌పల్లిలో బుధవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతులు భాషామోలాలీ, పెంటన్న తమ పొలాల్లో పనులు చేసుకుంటుండగా అటువైపు వచ్చిన అడవిపంది రైతులపై దాడి చేసింది. రైతులకు కాలు, చెవ్వు పద్ద గాయాలయ్యాయి.

ప్రొటోకాల్ పాటించని కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, జూన్ 12 : పెబ్బేరు పట్టణంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యక్రమాలుగా నిర్వహించారని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ ఆరోపించారు. బుధవారం ఆమె వైస్ చైర్మన్ కర్రెస్వామితో కలిసి పలు అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7, 12వ వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్‌ను విస్మరించి ప్రారంభోత్సవాలు నిర్వహించారన్నారు. వీరికి అధికారులు కూడా వంతపాడటం శోచనీయమని, ఈ విషయాన్ని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ప్రత్యేకాధికారులు సురేశ్, నాగేంద్రం పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు మృతి

ఖిల్లాఘణపురం, జూన్ 12 : ఉరేసుకొని యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని సోలీపూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన కురుమన్న, గోవిందమ్మల కుమారుడు సురేశ్ (26) కొంతకాలంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఇంట్లో పని చేస్తూ ఉండేవాడు. మూడు నెలల కిందట మరికల్ మండలం పెంటపల్లి గ్రామానికి చెందిన శిరీషతో పెండ్లి జరిగింది. వివాహమైన తర్వాత భార్యాభర్తలు దైవ దర్శనాలు ముగించుకొని గ్రామానికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం వ్యవసాయ పొలానికి వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకున్నాడు. చుట్టు పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీహరి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

సురేశ్ మృతి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఆయన సతీమణి, కుమారుడితో కలిసి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జూన్ 12 : జిల్లాలో బాలకార్మికవ్యవస్థ, బాల్యవివాహాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్,వెంకటేశ్వర్లుతో కలిసి టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాన్ ఇండియా రెస్క్యూ రిహాబిలిటేషన్‌లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఈనెల 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాలకార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. 2023లో 132మందిని, ఈ ఏడాదిలో 85 మంది బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించినట్లు చెప్పారు. అనంతరం బాలకార్మిక నిర్మూలన వ్యవస్థపై ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో అధికారులు సుధారాణి, డాక్టర్ శశికళ, వెంకటరమణ పాల్గొన్నారు.

బాలల సంక్షేమానికి చేయూతనివ్వాలి: జడ్జి

వనపర్తి టౌన్, జూన్ 12 : బాలల సంక్షేమానికి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలని వనపర్తి జిల్లా సివిల్ కోర్టు జడ్జి శ్రీలత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేకదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో బాల కార్మిక వ్యవస్థ ఉండరాదని, బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు , తల్లిదండ్రులు, విద్యావంతులు, మేధావులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా లేబర్ అధికారి వేణుగోపాల్, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చెన్నమ్మాథామస్ మాట్లాడుతూ బడి బయటి పిల్లలను తగు ప్రణాళికతో బడిలో చేర్పించేలా పని చేస్తున్నామన్నారు. అనంతరం బాలలను తీర్చిదిద్దుతామంటూ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి రాంబాబు, ఎస్సై జయన్న, న్యాయవాదులు బాలనాగయ్య, ఉత్తరయ్య, కృష్ణయ్య, రఘు, రియాజ్ అహ్మద్, నరేంద్రబాబు, బాబా, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు, లోక్ అదాలత్ సంస్థ సిబ్బంది, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

వనపర్తిలో మాట్లాడుతున్న జడ్జి శ్రీలత

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 151 OF 2024
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Wanaparthy Branch, ...DISPUTANT
1. Bevini Bhaskar, S/o. B. Balaiah, Aged: 39 Years, Occ: Typist, RWS&S MB Intra, Sub-Division, O/o Deputy Executive Engineer, Pebbair Mandal, (ID:1703423). R/o H.No: 44-89/18, Ramnagar colony, Ward No:24, Wanaparthy. PIN: 509103, Telangana State.
2. Tudi Chandra Shekar Reddy S/o T. Bal Reddy, Aged:54 Years, Occ: Superintendent, MPDO, Peddakothapally Mandal NAgarkurnool District, (ID: 1731282). R/o H.No:14-4-77/1, Bhageeratha Colony,Mahaboobnagar District. PIN:509001, Telangana State.
3. Kodi Shiva Sharan S/o K. Narasimha, Aged:34 Years, Occ: Sr.Asst. O/o Executive Engineer,MB Intra, Division, (RWS), Nagarkurnool District, (ID:1762629). R/o H.No:24-29/1, Ghandhi Chowk, Wanaparthy District. PIN:509103, Telangana State.
4. M. Ramulu,S/o.M..Chandru,Aged:38 Years,Occ:Excise Constable (APSP), Mahaboobnagar, (ID:1737651). R/o H.No:6-147, Remaddula village, Pangal Mandal, Wanaparthy District. PIN: 509103, Telangana State. ...Opponent.
Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 8,68,843-00 (Eight lakh sixty eighty thousand eight hundred and forty three) and the same is posted to Date: 29-06-2024 for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, 2nd Floor, Mahaboobnagar, at: District Registration Office., at 12-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. Malla Reddy
Advocate

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 148 OF 2024
BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Wanaparthy Branch, ...DISPUTANT
1. Janampally Maheshwari, D/o. J. Savaraiah, Aged:42 Years, Occ: Maheshwari Ladies Tailors, R/o H.No:4-24, Kanaipalle Village, Kothakota Mandal, Wanaparthy District. PIN: 509381, Telangana State.
2. Mulinti Balaraju,S/o.M.Ramachandraiah, Aged: 31 Years, Occ: Lineman, TSCPDCL, Gandeed, (ID:1075323). R/o H.No:C-550(1), Palam village, Kothakota Mandal, Wanaparthy District. PIN:509103, Telangana